డిసెంబరు 5, 2002

## పరిశుభ్రమైన నోట్ల విధానం - రిజర్వు బ్యాంకు

నోట్ల ష్టిప్లింగ్‌పై నిషేధం, నోట్ పాకెట్లకు కాగితపు/పాలిథిన్ బ్యాండ్లను ఉపయోగించమని తద్వారా నోట్ల జీవితకాలం పెంచమని నవంబర్ 2001 నుండి బ్యాంకు జారీ చేస్తూ వస్తున్న ఉత్తర్వులు పాటించవల్సిందిగా రిజర్వు బ్యాంకు డెప్యూటీ గవర్నర్ శ్రీ వేపా కామేశం బ్యాంకులను కోరారు. న్యూఢిల్లీ పరిధిలో గల కరెన్సీ చెస్టులు గల వివిధ బ్యాంకుల ప్రతినిధులతోనూ, ప్రభుత్వరంగ బ్యాంకుల సిఇఓ లతోనూ జరిగిన 'క్లీన్ నోట్ పాలసీ' అమలు సమావేశంలో శ్రీ వేపా కామేశం ప్రసంగించారు. పౌరులకు శుభ్రమైన కొత్త నోట్లను సరఫరా చేయడం, కౌంటర్లలో వచ్చిన పాత నోట్లను సరఫరా నుండి ఉపసంహరించడం 'క్లీన్ నోట్ విధానం' లక్ష్యమని బ్యాంకు డిప్యూటీ గవర్నర్ పేర్కొన్నారు. ఈ విధానంలో భాగంగా రిజర్వు బ్యాంకు తన కార్యాలయాలలో సివిపిఎస్ యంత్రాలను 'కరెన్సీ నోట్ల సమస్యను పరిష్కరించే నిమిత్తం నెలకొల్పింది. ఈ యంత్రాలు గంటకు 50,000 - 60,000 నోట్లను పరిశీలించగలవు. శిథిలమైన నోట్లను తునకలుగా చేసి, ఉండలుగాను, కాగితపు ఇటుకలుగానూ మార్చగలిగేఆన్‌లైన్ ష్రెడ్డింగ్-బ్రికెటింగ్ యంత్రాలు వీటికి అనుసంధానం చేయడం జరిగింది.

1999లో గవర్నర్ 'క్లీన్ నోట్ విధాన ం' ప్రకటించినప్పటి

నుండి నోట్లు-నాణేలు సరఫరా మెరుగుపరిచే నిమిత్తం బ్యాంకు అనేక చర్యల్ని తీసుకుంది. శిథిలమయిన నోట్లు స్వేచ్ఛగా మార్చుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని బ్యాంకులను కోరడం, నోట్లపై రాతలు రాయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేయడం వంటి చర్యలు తీసుకొన్నారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం, కరెన్సీ చెస్టు గల బ్యాంకులు, తమ ఖాతాదార్లకు, ఖాతాదారులు కానివారికి కూడా మాసిన నోట్లకు బదులు మంచి నోట్లను, నాణేలను మార్పిడి చేయవలసి ఉంటుంది. ఈ విషయంలో రిజర్వు బ్యాంకు ఆదేశాలను, బ్యాంకులు పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో గల కరెన్సీ చెస్టు శాఖలు, తక్కువ డినామినేషన్ నోట్లను అంగీకరించడం లేదనే ఫిర్యాదులు వినవచ్చాయి. ఈ సమస్య నివారించేందుకు నాణేల-నోట్ల పంపిణీకి నెలవారీ లక్ష్యాలను బ్యాంకులకు నిర్దేశించడం జరిగింది. రిజర్వు బ్యాంకు తనకు వచ్చే నివేదికల ఆధారంగా ఎప్పటికప్పుడు ఈ విషయంలో బ్యాంకుల లక్ష్య సాధనను సమీక్షిసూనే ఉంది. ఈ సంవత్సరంలో సెప్టెంబరు-నవంబరు మధ్య కాలంలో, నెలకొకమారు ఏదో ఒక 'కరెన్సీ చెస్టు' ఆదివారం నాడు పనిచేసి, కొత్తనోట్లను, నాణేలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, శిథిలమైన నోట్లు ఆ రోజు స్వీకరించాలని ప్రతిపాదించింది. ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని భారతీయ రిజర్వు బ్యాంకు భావించింది. ఈ పథకానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని బ్యాంకుల నుండి వచ్చిన నివేదికలు స్పష్టం

చేస్తున్నాయి. కనుక, ఈ పథకాన్ని బ్యాంకులు హృదయపూర్వకంగా శాశ్వత ప్రాతిపదికపై అంకితభావంతో అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది. కరెన్సీ చెస్టు కేంద్రం ఎంపిక, నెలలో ఏ ఆదివారం పని చేయాలన్న విషయాలను, ఆయా బ్యాంకుల నిర్ణయాలకు వదిలివేయడం జరిగింది.

ఈ విషయంలో కరెన్సీ చెస్టులకు, చెస్టుకాని ఇతర శాఖల మధ్య మరింత సమన్వయం ఉండాలని, కరెన్సీ చెస్టులు తమ లావాదేవీల యాంత్రీకరణకు ఇదే తగిన సమయమని, చిన్నస్థాయి డెస్కటాఫ్ యంత్రాలను, నోట్ బండ్లింగ్ యంత్రాల వాడకం ద్వారా ప్రజలకు స్టేపిల్ కాని మంచి నోట్లను సరఫరా చేయవచ్చని, డిప్యూటీ గవర్నర్ నొక్కి చెప్పారు. అలాగే, ఈ యాంత్రీకరణ వల్ల బ్యాంకుల నుండి వచ్చే నోట్లు కూడా స్టేపిల్ కాని, బ్యాండెడ్ నోట్ల కట్టలు రిజర్వు బ్యాంకు చేరుకుంటాయని ఆయన అన్నారు. కొత్తనోట్ల సరఫరా విషయంలో తగిన సమన్వయం కోసం బ్యాంకులు తమ పరిధిలోని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ సంచాలకులను (రీజనల్ డైరెక్టర్లు) సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు క్లీన్ నోట్ విధానం అమలులో రిజర్వు బ్యాంకుకు సహకరిస్తాయని, రెగ్యులేటర్ హోదాలో తాము కలుగచేసుకోవాల్సిన అవసరం కలుగదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు

**పత్రికా ప్రకటన 2002-2003/589**